క్లుప్తంగా

కస్తూరిబా బాలికల పాఠశాల తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో

రామగిరి: మండలంలోని పన్నూర్ కస్తూరిబా బాలికల పాఠశాలను బుధవారం మంథని డీఎల్‌పీవో సతీశ్ తనిఖీ చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు, భోజన వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వంటలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వందశాతం ఇంటి పన్ను వసూలు చేయాలన్నారు. సెగ్రిగేషన్ షెడ్డు, డంపుయార్డులు పరిశీలించారు. ఎంపీవో ఉమేశ్, కార్యదర్శి ప్రేమలత, అభి పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

రామగిరి: మండల ప్రజా పరిషత్ నిధులతో నాగెపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను బుధవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. గ్రామశాఖ అధ్యక్షుడు తీగల సదయ్య, మాజీ ఉపసర్పంచ్ వేగోళపు శ్రీనివాస్, నాయకులు వేగోళపు రవి, వేగోళపు సంతోష్, నాడెం శ్రీనివాస్, పొన్నం తిరుపతి, చిట్టంపల్లి అనిల్ పాల్గొన్నారు.

సమగ్ర సర్వే జాగ్రత్తగా నిర్వహించాలి



సర్వేను పరిశీలిస్తున్న సీపీవో రవీందర్

రామగిరి: సమగ్ర ఇంటింటి సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లు ఇంటి యజమానులతో మాట్లాడి జాగ్రతగా నమోదు చేయాలని సీపీవో రవీందర్ సూచించారు. మండలంలోని బేగంపేట గ్రామంలో జరుగుతున్న సర్వేను బుధవారం ఆయన పరిశీలించారు. ప్రతీ ఒక్క ఎన్యుమరేటర్ సేకరించిన సమాచారాన్ని సూపర్‌వైజర్‌కు అందజేయాలన్నారు. సూపర్‌వైజర్లు సంబంధిత మండల కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. ఎంపీడీవో శైలజారాణి, ఎంపీఎస్‌వో శైలజ, సూపర్‌వైజర్ శారద, కార్యదర్శి రత్నాకర్ పాల్గొన్నారు.

హనుమాన్ రాతి విగ్రహం లభ్యం



రామగుండం: రామగుండం బైపాస్ రోడ్డు కొండపై మిషన్ భగీరథ సంప్ సమీపంలో బుధవారం అతి పురాతనమైన ఆంజనేయస్వామి రాతి విగ్రహాన్ని హిందూ యువవాహిని కార్యకర్తలు గుర్తించి కాషాయ బొట్టుతో పూజలు చేశారు. రామునిగుండాల కొండపై ఇప్పటికే రాముడు–సీత నడయాడిన నేలగా ఎన్నో సాక్ష్యాలుండగా ప్రస్తుతం ఎక్కుపెట్టిన బాణంతో ఆంజనేయస్వామి విగ్రహం వెలుగు చూడడంతో దీన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

జెండా గుర్తుకు ఓటువేసి గెలిపించాలి



ప్రచారంలో మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు

రామగుండం: డిసెంబర్ తొలివారంలో రైల్వేలో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో భాగంగా బుధవారం స్థానిక రైల్వేస్టేషన్ ఏరియాలో దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెండా గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సికింద్రాబాద్ డివిజనల్ కార్యదర్శి పిల్లలమర్రి రవీందర్ మాట్లాడుతూ రైల్వేలో మజ్దూర్ యూనియన్‌కు ప్రాతినిధ్యం వహిస్తే కోవిడ్ కాలంలో 18 నెలల డీఏ సాధిస్తామని, యూపీఎస్‌లో ఉద్యోగుల కంట్రిబ్యూషన్ వెనక్కి తీసుకువస్తామని తెలిపారు. రామగుండం బ్రాంచి యూనియన్ సెక్రటరీ ఓవై.స్వామి, చైర్మన్ మెట్ట రామారావు, రజనీకాంత్, అరవింద్, ఆనంద్ రాథోడ్, రవినాయక్, మోజెస్, కొల్లూరి నరేశ్ పాల్గొన్నారు.

మారుపేర్ల సమస్య పరిష్కరించాలి

- సింగరేణి కార్మికుల పిల్లల నిరసన



నిరసన తెలుపుతున్న కార్మికుల పిల్లలు

గోదావరిఖని: సింగరేణి మారుపేర్ల సమస్య పరిష్కరించాలని కోరుతూ మారుపేర్ల కార్మికుల పిల్లలు బుధవారం స్థానిక ప్రధాన చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈనెల 28న నిర్వహించే స్ట్రక్చర్ సమావేశంలో ఈ సమస్యను ప్రధాన డిమాండ్‌గా తీసుకుని పరిష్కరించాలని కోరారు. రామగుండం, శ్రీరాంపూర్, మంచిర్యాల, భూపాల్‌పల్లి డిపెండెంట్లు ఏకమై ఆందోళనకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. నాలుగేళ్లుగా విజిలెన్స్ ఫైళ్లు ముందుకు కదలడం లేదని, వన్‌టైం సెటిల్‌మెంట్ కింద ఉద్యోగ అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిపెండెంట్లు లక్క శ్రావణ్, తిరుమల శ్రీనివాస్, సునీల్, మాచర్ల నవీన్‌కుమార్, బాలు గౌడ, పొన్నం వెంకటేశ్, హరీశ్, కార్తీక్, ఎడ్లపల్లి ఆదినారాయణ, బొడిగె శ్రీకాంత్, బొనుగోని శ్రావణ్, దుమ్మటి రాజు, సత్యం, కాసు బీరయ్య, వెంపటి సతీశ్, రమేశ్, బొడ్డుల రంజిత్, సందీప్, సంతోష్, వినయ్ పాల్గొన్నారు.

అందుగులపల్లి వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

సాక్షి స్పందన



ట్రాఫిక్ క్రమబద్ధీకరించిన పోలీసులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని దేవునిపల్లి శ్రీలక్ష్మీనర్సింహుడి ఆలయ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అందుగులపల్లి రైల్వేలెవల్ క్రాసింగ్ వద్ద భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. భక్తులకు గేటు కష్టాలు తొలగించాలని ఈనెల 16న 'సాక్షి'లో కథనం ప్రచురితమైంది. అందుగులపల్లిలోని రాజీవ్‌రహదారి నుంచి దేవునిపల్లి ఆలయానికి వెళ్లే దారిలో గల రైల్వే గేటు వరకు ఎటు వాహనాలు అటువైపే వెళ్లేలా తాత్కాలిక డివైడర్లు ఏర్పాటు చేయడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాల రాకపోకలు సాగాయి.

కలెక్టర్‌ను కలిసిన పీఅండ్‌పీ డైరెక్టర్



కలెక్టర్‌తో సమావేశమైన డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి

గోదావరిఖని: కలెక్టర్ కోయ శ్రీహర్షను సింగరేణి ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం కలిశారు. జిల్లా కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. రామగుండం రీజియన్‌కు సంబంధించి భూసేకరణ, భూ అనుమతితో పాటు పలు విషయాలపై చర్చించారు. జీడీకే కోల్‌మైన్‌కు సంబంధించిన భూ అనుమతి గురించి వివరించారు. ఆర్జీ–1, 3, జీఎంలు లలిత్‌కుమార్, సుధాకర్‌రావు, ఎస్టేట్ జీఎం రాధాకృష్ణ, డీజీఎం కుమారస్వామి ఉన్నారు.



పూసాలలో బోనాలతో వెళ్తున్న మహిళలు

మడేలయ్యస్వామికి బోనాలు

సుల్తానాబాద్: రజకుల ఆరాధ్య దైవమైన మడేలయ్య స్వామికి ఘనంగా బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఈ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. రజక సంఘం అధ్యక్షుడు పూసాల అంజయ్య మాట్లాడుతూ ఐదేళ్లకోసారి నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఈసారి కుటుంబ సభ్యులు కుల బంధువులతో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దాసరి ఉష, ఏఎంసీ మాజీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ పాల్గొని ఆశీస్సులు తీసుకున్నారు. సంఘం సభ్యులు పూసాల రాజేశ్, పూసాల సాంబమూర్తి, పూసాల రాజయ్య, స్వామి, పూసాల చంద్రయ్య, కొల్లూరి రవి, ముస్కె రాజేశం, పూసాల నారాయణ, పూసాల నర్సయ్య, రాజు ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత



పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

ఎలిగేడు: నానేస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ట్రస్టు గౌరవ అధ్యక్షుడు బైరిపూర్ల చందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని ఎలిగేడు, ధూళికట్ట, సుల్తాన్‌పూర్ జెడ్పీహెచ్‌ఎస్, నర్సాపూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో 5వ తరగతి నుంచి 10తరగతి విద్యార్థులందరికీ పరీక్షప్యాడ్లు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ట్రస్టు అధ్యక్షుడు పెంట శ్రీనివాస్, ట్రస్టు గౌరవ అధ్యక్షుడు దేవసాని శ్రీనివాస్, పూర్వ అధ్యక్షుడు బూర్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెంగళదాసు అశోక్, ఉపాధ్యక్షుడు తానిపర్తి సుధాకర్‌రావు, కోశాధికారి భూసారపు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి వీరగోని లక్ష్మీనారాయణ, సభ్యులు రంగు రాములుగౌడ్, పల్లెర్ల వీరస్వామి, కట్ల సత్యనారాయణ, తీట్ల రమేశ్, బి.అశోక్, కనుకయ్య, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు సదయ్య, దేవేందర్‌రావు, నరేంద్రచారి పాల్గొన్నారు.

నేటి గోదావరి హారతి వేడుకలకు ముస్తాబు

రామగుండం: కార్తీకమాసం పురస్కరించుకొని ఏటా నిర్వహించే గోదావరినది మహా హారతి వేడుకలను గురువారం గోలివాడ గోదావరి నది తీరంలో నిర్వహించనున్నట్లు ఉత్సవ సమితి రాష్ట్ర కోకన్వీనర్ క్యాతం వెంకటరమణ తెలిపారు. బుధవారం గోదావరి నదిలో వేడుకలు నిర్వహించే స్థలంలో భక్తులు వదిలిన వ్యర్థాలను తొలగించే పనులు చేపట్టారు. వేడుకలకు ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ పరబ్రహ్మానందగిరిస్వాములు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

• కేశోరాంలో టూల్ డౌన్ సమ్మె

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో కార్మికులు బుధవారం కార్మికులు టూల్ డౌన్ సమ్మె చేపట్టారు. బోనస్ చెల్లింపులో యాజమాన్యం మొండివైఖరిని నిరసిస్తూ రెండు రోజులుగా కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారు. మొదటిరోజు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపగా రెండోరోజు టూల్‌డౌన్ సమ్మె చేపట్టారు. కార్మికులకు రూ.52వేల బోనస్ చెల్లించే వరకు సమ్మె కొనసాగిస్తామని కాంట్రాక్ట్ కార్మికసంఘం అధ్యక్షుడు కౌశికహరి తెలిపారు.

• విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కేసు

కమాన్‌పూర్: విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటా తనిఖీలు చేశారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో మంథని, పెద్దపల్లి డీఈలు ప్రభాకర్, రవి, ఏడీలు కనుకయ్య, శ్రీనివాస్, రమేశ్, డీపీఏడీలు చంద్రవర్ధన్, విజయ్‌కుమార్, ఏఈ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

• విద్యుత్ లైన్ కింద కొయ్యలు కాల్చొద్దు

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని హైటెన్షన్ విద్యుత్ లైన్ల కింద వరి కొయ్యలను కాల్చేందుకు మంట పెట్టొద్దని పవర్ గ్రిడ్ చీఫ్ ఇంజినీర్ గౌతం తెలిపారు. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ఇండియా పరిధిలోని 400కేవీ విద్యుత్‌లైన్ల కింద పంట అవశేషాలు కాల్చే సమయంలో మంటలు చెలరేగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు.

• దావత్ వైన్స్‌లో చోరీ

సుల్తానాబాద్‌రూరల్: పట్టణంలోని దావత్ వైన్స్‌లో మంగళవారం రాత్రి దొంగలు పడినట్లు గ్రామస్తులు తెలిపారు. వైన్‌షాపు వెనక వైపు నుంచి గోడకు కన్నం చేసి లోపలికి చొరపడి రూ.15వేలతో పాటు నాలుగు ఫుల్ బాటిల్స్ చోరీకి గురైనట్లు యజమాని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. షాపు ఓనర్ ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని ఎస్సై శ్రావణ్‌కుమార్ సందర్శించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

• జాతరలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవలు

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని గాయత్రీ డిగ్రీ, పీజీ కాలేజీ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు దేవునిపల్లి జాతరలో బుధవారం సేవలందించారు.

• ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

రామగిరి: మండలంలోని నాగెపల్లి క్రాస్‌రోడ్ వద్ద బుధవారం రాత్రి ఆటో బోల్తా పడి పలువురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే రత్నాపూర్ గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ కండె సంజీవ్(35) తన ఆటోలో సెంటినరీకాలనీ నుంచి నాగెపల్లి ఎక్స్ రోడ్‌కు ఇద్దరు ప్రయాణికులతో వెళ్తుండగా వెనక వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆటో బోల్తా పడింది. ఆటోలో ఉన్న ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ సంజీవ్‌కు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. రామగిరి పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని వివరాలు సేకరించారు.

• అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలి

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ చెరువు శిఖం భూమిలో అక్రమంగా నిర్మించిన చర్చిని కూల్చివేయాలని తహసీల్దార్ బషీరోద్దీన్, ఎంపీడీవో భాస్కర్‌రావుకు బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటరమణారావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.

• అర్హులందరికీ ఇంటి స్థలం ఇల్లు ఇవ్వాలి

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ ఇల్లు, ఇంటి స్థలం వెంటనే ఇవ్వాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆవునూరి సతీశ్‌కుమార్ కోరారు. సుల్తానాబాద్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు.

• ప్రజాపాలన.. కళా ప్రదర్శన

ఎలిగేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని ధూళికట్ట, లాలపల్లి గ్రామాల్లో సాంస్కృతిక సారథి కళాబృందం నిర్వహించిన కళాప్రదర్శన ఆకట్టుకుంది.

• పోస్టర్ ఆవిష్కరణ

సుల్తానాబాద్: ఎన్టీపీసీ ప్రాంగణంలో ఈనెల 23, 24వ తేదీల్లో సీపీఐఎం జిల్లా మూడో మహాసభ తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముత్యంరావు కోరారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఎం జిల్లా మహాసభల పోస్టర్ బుధవారం ఆవిష్కరించారు.

రిటైర్డ్ కార్మికులకు లాభాల వాటా చెల్లించాలి

గోదావరిఖని: సింగరేణిలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు దీపావళి బోనస్, లాభాల వాటా చెల్లించాలని ఐఎఫ్‌టీయూ నాయకులు కోరారు. గోదావరిఖని పర్యటనకు వచ్చిన డైరెక్టర్(పా) వెంకటేశ్వర్‌రెడ్డిని బుధవారం ఇల్లెందు క్లబ్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. సర్వీస్‌లో ఉన్న కార్మికులకు చెల్లించిన విధంగానే అర్హత ఉన్న రిటైర్డ్ కార్మికులకు కూడా వీటిని అందజేయాలన్నారు. ఈ విషయంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. నాయకులు టి.శ్రీనివాస్, ఐ.కృష్ణ, నరేశ్ ఉన్నారు.

25న స్ట్రక్చర్ సమావేశం

గోదావరిఖని: సింగరేణి అధికారుల సమస్యలపై ఈనెల 25న స్ట్రక్చర్ సమావేశానికి డైరెక్టర్(పా) వెంకటేశ్వర్‌రెడ్డి అనుమతించారని అధికారుల సంఘం నాయకులు ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహులు, ఉపాధ్యక్షుడు పానుగోటి శ్రీనివాస్ తెలిపారు. బంగ్లాస్ ఏరియాలో డైరెక్టర్(పా)ను బుధవారం కలిసి పలు సమస్యలు వివరించినట్లు పేర్కొన్నారు. అక్టోబర్‌లో నిర్వహించాల్సిన ఈ–7, ఈ–8 ఇంటర్వ్యూల్లో జరుగుతున్న జాప్యం మూలంగా నవంబర్‌లో రిటైర్డ్ అవుతున్న అధికారులు పదోన్నతి అవకాశం కోల్పోతారన్నారు. వీటితో పాటు పలు సమస్యలపై చర్చించేందుకు స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు. జాయింట్ సెక్రటరీ డాక్టర్ కిరణ్‌రాజ్‌కుమార్, ఆర్జీ–1, 2, శ్రీరాంపూర్, ఎస్టీపీపీ ఏరియా అధికారులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు కౌన్సెలింగ్

గోదావరిఖని: సింగరేణి మహిళా ఉద్యోగులకు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆర్జీ2 ఏరియాలోని ఏరియా స్టోర్స్, ఏరియా వర్క్‌షాప్ పలు విభాగాల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులు సర్ఫేస్‌లో గల 16 డిజిగ్నేషన్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉద్యోగులకు తగిన శిక్షణ అందించి పోస్టింగ్ అందజేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం ఎం.రాముడు, అధికారులు మురళీకృష్ణ, అనిల్‌కుమార్, ఎర్రన్న, మహిపాల్ పాల్గొన్నారు.

ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు వాడొద్దు

పెద్దపల్లిరూరల్: ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీ బయాటిక్స్ మందులు వాడొద్దని డీఎంహెచ్‌వో అన్నప్రసన్న కుమారి సూచించారు. అలాగే దేవునిపల్లి జాతరలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి జాతరకు వచ్చిన భక్త జనులకు వైద్యసేవలందించామని పేర్కొన్నారు.

చట్టసభల్లో బీసీలకు 50శాతం వాటా ఇవ్వాలి

సుల్తానాబాద్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు చట్టసభల్లో 50శాతం వాటా కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశ్ డిమాండ్ చేశారు. బుధవారం సుల్తానాబాద్‌లోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 25న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించే బీసీల సమరభేరి పోస్టర్ ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మనోజ్‌గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగోపాల్, బీసీ రక్షక దళ్ చైర్మన్ ఉదయ్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో డంపర్ ఆపరేటర్ల నిరసన



నిరసన తెలుపుతున్న డీ గ్రేడ్ డంపర్ ఆపరేటర్లు

రామగిరి: సింగరేణిలో ఉత్పత్తి, ఉత్పాదకత సాధించడంలో నిరంతరం శ్రమిస్తున్న డంపర్ ఆపరేటర్లపై సింగరేణి యాజమాన్యం వివక్ష చూపుతోందని డీ గ్రేడ్ ఆపరేటర్లు ఆరోపించారు. ఆర్జీ–3 డివిజన్‌లోని ఓసీపీ–2 గనిలో బుధవారం ఆపరేటర్లు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం అడిషనల్ మేనేజర్ సంపత్, సేఫ్టీ అధికారి ఆసిఫ్‌కు వినతిపత్రం అందజేశారు. డీ గ్రేడ్ ఆపరేటర్లు సీ గ్రేడ్ పొందడంలో జాప్యం జరుగుతోందన్నారు. ఈ నెల 28న జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో డీ గ్రేడ్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీ గ్రేడ్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ శివారులోని హుస్సేనిమియా వాగు నుంచి ఇసుకను కొందరు ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమ తరలింపుపై మండల అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. గతంలో వాగులో అక్రమార్కులు తవ్విన గుంతలో పడి గ్రామానికి చెందిన మిట్టపల్లి రాజేశం అనే వ్యక్తి దుర్మరణం పాలైనా అధికారులు స్పందించకపోవడం దారుణమని వాపోయారు. సంబంధిత అధికారులు ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించాలి



పనులు పరిశీలిస్తున్న ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్‌రెడ్డి

రామగిరి: నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి, బొగ్గు రవాణా చేయడానికి భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించాలని ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్‌రెడ్డి ఆదేశించారు. ఏపీఏ గనిని బుధవారం ఆయన సందర్శించారు. పనులను పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో లాంగ్‌వాల్, బోల్టర్, మైనింగ్ పనితీరుపై చర్చించారు. అనంతరం గనిలోపలికి వెళ్లి లాంగ్‌వాల్ ప్యానల్ పనులు పరిశీలించారు. భద్రతపరంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు, సలహాలు చేశారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు అధికారి కొలిపాక నాగేశ్వరరావు, ప్రాజెక్టు ఇంజనీర్ టి.రఘురాం, మేనేజర్ కె జనార్దన్, భద్రత అధికారి ఎం.రమేశ్, సర్వే అధికారి నారాయణ, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు బుధవారం జీఎం ఎన్.సుధాకర్‌రావు ఆదేశాల మేరకు క్వార్టర్ల కౌన్సెలింగ్ నిర్వహించారు. 173 ఖాళీ క్వార్టర్లు ఉండగా ఫ్రెష్ అలాట్‌మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కోసం 78 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి తెలిపారు. 22 మంది ఉద్యోగులు హాజరై 21 మంది క్వార్టర్లలను ఎంపిక చేసుకున్నారని, వారికి త్వరలోనే అలాట్‌మెంట్ లెటర్స్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పర్సనల్ మేనేజర్ బి.సుదర్శనం, డీపీఎం గుర్రం శ్రీహరి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్‌సీ రెడ్డి, ఐఎన్‌టీయూసీ ప్రతినిధి ఎస్.శ్రీనివాసరావు, క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్య, సదయ్య పాల్గొన్నారు.

ఉద్యోగులు కలిసికట్టుగా పనిచేయాలి



మాట్లాడుతున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: రక్షణ, క్రమశిక్షణ ఉత్పత్తికి మెరుగైన సోపానాలని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. ఓసీపీ–3 కృషిభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్షిక లక్ష్యాలు సాధించడానికి కేవలం 5నెలలు మాత్రమే మిగిలి ఉన్నందున, ఉద్యోగులు కలిసికట్టుగా పనిచేసి ఓసీపీ–3కి కేటాయించిన లక్ష్యాలను సాధించాలన్నారు. భారీ యంత్రాల వద్ద పని చేసేటప్పుడు సూచించిన రక్షణ విధానాలు అవలంభిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం మెయింటినెన్స్, డ్రిల్స్, డోజర్ సెక్షన్లను జీఎం పరిశీలించారు. దీనికి ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జీగురు రవీందర్, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్‌వోటూ జీఎం ఎం.రాముడు, ఓసీపీత్రీ మేనేజర్ భారత్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ పాల్గొన్నారు.

క్వార్టర్ల కూల్చివేతపై నిరాహార దీక్ష చేస్తాం



మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

గోదావరిఖని: స్థానిక ప్రధాన చౌరస్తాలో క్వార్టర్ల కూల్చివేతపై కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్వార్టర్ల కూల్చివేతపై నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఐక్యవేదిక సంఘాలు నిలుస్తాయన్నారు. కూల్చివేతలను నిరసిస్తూ వచ్చేనెల ఐక్యవేదిక సంఘాలతో కార్పొరేట్ ఆఫీసు ఎదుట నిరాహార దీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. సంస్థవ్యాప్తంగా 700మంది డిప్యూటేషన్ మీద ఉన్నారన్నారు. రెగ్యులర్ పోస్టులు కేటాయించాలన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణప్రసాద్, అధ్యక్షుడు జక్కుల నారాయణ, ఉపాధ్యక్షులు ఖయూం, ఆంజనేయులు అన్ని ఏరియాల ఉపాధ్యక్షులు, సెంట్రల్ కమిటీ సభ్యులు, బ్రాంచి సెక్రటరీలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి ప్రదానం

పెద్దపల్లిరూర్: జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం లైబ్రరీ వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్ బహుమతులు ప్రదానం చేశారు. సంస్థ కార్యదర్శి కరుణాకుమారి, నాయకులు సురేశ్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, సంపత్ తదితరులు ఉన్నారు.